

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

### బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే

# రూ.10 లక్షలు చొప్పున ఎంపి నిధులు ఇస్తా

#### చేవెళ్ల ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి బంపరాఫర్

**వికారాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు సర్పంచ్‌లను దోఖా చేయడంతో సర్పంచ్‌లు దీవాలా తీశారని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నేరుగా గ్రామ పంచాయితీలకు కేంద్రం నిధులు వచ్చేలా చేస్తే..దాన్ని సైతం కేసీఆర్ తప్పుతోవ పట్టించారని, దీంతో కొంతమంది సర్పంచ్‌లు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లింపులు కాలేక అప్పుల పాలయ్యారని గుర్తు చేశారు. గ్రామాల్లో ఏ అభివృద్ధి జరిగిన కేంద్రం నిధులే ఉంటాయని, దాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పేర్లు మార్చి సొంత డబ్బా కొట్టుకుంటాయని ఆరోపించారు. గ్రామాల్లో వేసే రోడ్లు, పారిశుద్ధ్య పనులు, వీది దీపాలు సైతం కేంద్రం నిధులతోనే పనులు జరుగుతాయని పేర్కొన్నారు. సర్పంచ్ పదవీ కాలం పూర్తయి ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటికీ ప్రభుత్వాలు ఎన్నికల విషయంలో స్పంధించాయని, ఎన్నికల విషయంలో జాప్యం చేయడం వల్ల దాదాపు తెలంగాణకు 3 వేల కోట్లు నష్టం వాటిల్లిందని



సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

తెలిపారు. ప్రభుత్వాలకు అనుకూల పరిస్థితులు ఉన్నప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు సుముఖత చూపుతాయని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూల

మిగతా 2లో

# ₹లక్ష కోట్లు టార్గెట్

### భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నేటి నుంచి గ్లోబల్ సమ్మిట్
మధ్యాహ్నం 1 గంటకు సదస్సు లాంఛనంగా ప్రారంభం
2.30 గంటలకు సిఎం కీలక ఉపన్యాసం

- తరలిరానున్న జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక ప్రముఖులు
- సదస్సులో 4 ప్రధాన హాళ్లలో 27 అంశాలపై చర్చా గోష్టులు - సిద్ధమైన 3 హెలిప్యాడ్లు
- ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ప్రణాళిక
- వివిఐపిలకు మూడంచెల భద్రత - వేదిక వద్ద 1,200 మంది పోలీసుల మోహరింపు



సదస్సు ఏర్పాట్లకు సంబంధించి రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న అధికారులు

**రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2025కు సర్వం సిద్ధమైంది. భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా డిసెంబర్ 8 నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమిట్ కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు, నోబెల్ గ్రహీతలకు ఆతిథ్యం ఇచ్చేందుకు హైదరాబాద్ ముస్తాబైంది. 2 రోజుల పాటు జరిగే ఈ సదస్సులో దేశ విదేశాల నుంచి సుమారు 600 మంది వీఐపీలు, 1,500 మంది ప్రతినిధులు పాల్గొననున్నారు. సోమవారం మధ్యాహ్నం 1 గంటకు సదస్సు లాంఛనంగా ప్రారంభం కానుండగా, మధ్యాహ్నం 2.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఉపన్యాసం చేయనున్నారు. సీఎంతో పాటు జాతీయ, అంతర్జాతీయ ప్రముఖుల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు.

ఈ సదస్సు కోసం ఇప్పటికే 3 హెలిప్యాడ్లు సిద్ధం కాగా, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నారు. సదస్సులో మొత్తం 4 ప్రధాన హాళ్లలో 27 అంశాలపై

మిగతా 2లో



మొదటి తరం ఆర్‌టిసి బస్సును పరిశీలిస్తున్న మంత్రి పొన్నం

#### అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ : మంత్రి పొన్నం ప్రభాకర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబరు 7 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ప్రపంచ దేశాలతో పోటీ పడే విదంగా అభివృద్ధి చేస్తున్నమని బిసి సంక్షేమ శాఖ రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశిలించారు. ఈ సందర్భంగ డిజిటల్ టెన్నెల్, సెషన్ హాళ్లను పరిశీలించారు. ఏ ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం మొదటి తరం ఆర్టీసీ బస్సు అయినటువంటి అల్బేన్ నుండి ఎలక్ట్రిక్ బస్సు వరకు ఆర్టీసీ అభివృద్ధి అని ప్రదర్శనగా ఉంచిన ఆర్టీసీ బస్సులను మంత్రి ఆసక్తిగా తిలకించారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుందని, ప్రపంచ దేశాలు హైదరాబాద్ వైపు చూస్తున్నాయన్న మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి వెంట ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రావణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

### పల్లె ఓట్లతో గెలిచి పట్టణాల్లో మకాం
అక్కడి నుంచే పాలన - ఐదేళ్లలో అడపాదడపా దర్శనంతో సరి
- సమస్యలు వినే నాధుడు లేక జనం ఆవేదన
- స్థానికంగా ఉండే అభ్యర్థికే జై కొడతామంటున్న ఓటర్లు



# ఈసారి... చుట్టం చూపేనా!

**నందిగామ, డిసెంబరు 7, ప్రభాతవార్త :** ప్రజలచేత, ప్రజల కోసం ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ప్రజలకు దూరమవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం.. గ్రామ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి తప్పనిసరిగా స్థానికంగానే నివసించాలి. దీనికి విరుద్ధంగా గత ఎన్నికలలో పగ్గాలు చేపట్టిన పలువురు సర్పంచ్‌లు చుట్టపుచూపుగా పంచాయతీకి వచ్చి పోవటానికే పరిమితమయ్యారు. నిరంతరం వారు ప్రజలకు అందుబాటులో ఉంటారని, నిర్ణీత సమయానికి కార్యాలయాలకు చేరుకుంటారని ప్రభుత్వం భావిస్తుంటే చాలా వరకూ ఎవరూ స్థానికంగా నివాసం ఉడటం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నందిగామ మండలంలోని కొన్ని గ్రామాల సర్పంచులు స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడిన అనుభవాలు ఉన్నాయి.

గ్రామలల్లో ఉండక పట్టణాలలో నివసిస్తూ సర్పంచ్‌గా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. నందిగామ మండలంలో ఆయా గ్రామాలలో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ మెంబర్లు స్థానికంగా నివాసం ఉండటం లేదు. ఎన్నికలొస్తేనే గ్రామస్తులు గుర్తొస్తున్నారు. ఎప్పుడు లేని ఆప్యాయత నటిస్తూ అన్నా, తమ్మీ, అక్కా, చెల్లి, కాక, మామ, అత్త అంటూ వరసలు కలుపుతూ ఓటర్లను మచ్చిక చేసుకుంటున్నారు. ఏ ఆపద వచ్చినా.. అత్యవసర సమయంలో తలుపుతడితే పట్టించుకునే సర్పంచ్ కావాలని, అలాంటి వ్యక్తినే ఎన్నుకోవాలని పలువురు ఓటర్లు

మిగతా 2లో



కాంగ్రెస్ బలపరిచిన నందిగామ సర్పంచ్ అభ్యర్థి కొమ్ము కృష్ణ



బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొమ్ము వెంకటయ్య

# రచ్చకెక్కిన \ రక్త సంబంధాలు

**నందిగామ, డిసెంబరు 7, ప్రభాతవార్త :** పల్లెల్లో పంచాయతీ ఎన్నికలు కురుక్షేత్ర మహా సంగ్రామాన్ని తీసుపోని రీతిలో తలపడుతున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది సర్పంచ్‌గా.. వార్డు సభ్యులుగా రంగంలోకి దిగిన అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పద్మవ్యూహాన్ని పన్నుతున్నారు. ప్రచార సమీకరించుకొని డీజేల పాటల రూపంలో, హాస్యనటులతో ధూమ్ దాం జరిపిస్తూ పల్లె వాసులను అలరిస్తున్నారు. బరిలో ఉన్న అభ్యర్థుల విషయాలకు వస్తే మేజర్ గ్రామపంచాయతీ అయిన నందిగామలో ఒకే వంశానికి చెందిన అన్నదమ్ములు కొమ్ము బ్రదర్స్ ఒకరు బి ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థిగా కొమ్ము వెంకటయ్య, మరొకరు కాంగ్రెస్ బలపరిచిన కొమ్ము కృష్ణ. గత కొన్నేళ్లుగా ఈ ఇద్దరు అన్నదమ్ముల కుటుంబాలకు మాటలులేవు. ఒకరికి కొమ్ము వెంకటయ్యకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సపోర్టుగా మద్దతు పలకగా.. మరొకరికి కొమ్ము కృష్ణకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సపోర్టుగా ఉన్నారు. ఈ ఇద్దరు మధ్య నువ్వా నేనా రీతిలో బిగ్ ఫైట్ జరగనుంది. వీర్లపల్లి పంచాయతీలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బలపరిచిన కాట్న శ్రీశైలంకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ప్రధాన అనుచరుడు చిందం పాండు మధ్య గట్టి పోటీ నెలకొంది. ఇరువురికి చెందిన బంధువులు చెప్పిన తగ్గేదే లేదంటూ బరిలో నిలిచారు. ససేమిరా వినకుండా బావా బామ్మర్దులు మధ్య హోరాహోరీగా ఉంది. నందిగామలో 3 వ వార్డ్‌లో అన్నదమ్ములు

### పంచాయతీ సంగ్రామంలో తలబడుతున్న బంధుగణం
### నందిగామలో కొమ్ము బ్రదర్స్ ఫైట్
### వీర్లపల్లిలో బావా బామ్మర్దుల పోరు
### పతుల కోసం సతులు.. సతుల కోసం పతులు ప్రచారం

భార్యలను వార్డ్ అభ్యర్థులుగా బరిలో దించారు. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి కాగా మరొక కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి. యారండ్ల మధ్య ఎన్నికల పోటీ ఉత్కంఠంగా మారింది. సిడి తండాలో 2వ వార్డు దక్కించుకోవడం కోసం అన్నదమ్ముల మధ్య గట్టి పోటీ నెలకొంది. ఇద్దరు యారండ్ల మధ్య కొనసాగుతున్న పోరులో ఎవరో ఒకరిని ఏకగ్రీవం చేయడానికి వారి వారి కుటుంబీకులు ఎంత ప్రయత్నించిన ససేమిరా ఒప్పుకోక పోటీ తప్పలేదు. పతుల కోసం సతులు.. సతుల కోసం పతులు విజయమో వీర స్వర్గమో అన్నట్లుగా ఎన్నికల ప్రచారం హోరా హోరీగా కొనసాగిస్తున్నారు. ఇక మూడు రోజులో జరిగే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో ఎవరు వాడతారో వేచి చూడాల్సిందే.

# చిత్రం భళారే విచిత్రం



### అక్కడ అభ్యర్థి..ప్రత్యర్థి ఇద్దరూ కాంగ్రెసోళ్లే
### పోటీ నుంచి తప్పుకొన్న బిఆర్ఎస్
### ఎమ్మెల్యే, తాజా మాజీ ఎమ్మెల్యే ప్రచారానికి దూరం
### బషీరాబాద్ పంచాయతీలో రాజకీయం ఇదీ..

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లాలో పలు మేజర్ గ్రామపంచాయతీలను నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటారు. అందులో ప్రధానంగా తాండూరు మండలం కరణ్‌కోట, బషీరాబాద్ మండల కేంద్ర మేజర్ గ్రామపంచాయతీలు ఉన్నాయి. మొన్ననే కరణ్‌కోట పంచాయతీ ఏకగ్రీవమైంది. రాజీ కుదరకపోవడంతో బషీరాబాద్‌లో పోటీ తప్పలేదు. అక్కడే కాంగ్రెస్ నేతల మధ్యనే బిగ్ ఫైట్ జరుగుతోంది. వెంకటేష్ మహారాజ్, అనూప్ ప్రసాద్ బరిలో నిలిచారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పోటీ నుంచి తప్పుకోవడంతో ఇద్దరు కాంగ్రెస్ నేతల మధ్యనే గట్టి పోటీ ఏర్పడింది.

రాజకీయపరంగా పరిశీలించినట్లయితే బషీరాబాద్‌కు ఎంతో చరిత్ర ఉంది. తాండూరు నియోజకవర్గాన్నే కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలకంగా వెలుగొందిన దిగ్గజాలకు జన్మస్థలం బషీరాబాద్ కావడం గమనార్హం. దివంగత మాజీ మంత్రులు మల్కుడ్ మాణిక్‌రావు, మల్కుడ్ చంద్రశేఖర్, వారి సోదరుడు మాజీ ఎమ్మెల్యే మల్కుడ్ నారాయణరావు రాజకీయాల్లో తమదైన ముద్ర వేసుకున్నారు. వారి పూర్వీకులు కర్ణాటక నుంచి వ్యాపార నిమిత్తం అక్కడికి వచ్చారు. నాపరాయి వ్యాపారంలో రాణించి విదేశాలకు ఎగుమతులు కూడా చేశారు. తాండూరు ప్రాంతంలో దశాబ్దాలుగా ఆ కుటుంబాన్ని 'మహారాజ్'లుగా పిలుస్తుంటారు. బీసీలో ముదిరాజ్ సామాజికవర్గానికి చెందినవారు. ఎం.మాణిక్‌రావు 1972, 78, 1983 శాసనసభ ఎన్నికల్లో వరసగా గెలుపొందారు. తొలిసారి ఏకగ్రీవంగా ఎమ్మెల్యేగా గెలుపొంది రికార్డు సృష్టించారు. వరసగా 13 సంవత్సరాల పాటు కేబినేట్ మంత్రిగా కొనసాగారు. ఇందిరాగాంధీ, పీవీ నర్సింహారావు, మల్లికార్జునఖార్గే, ధరంసింగ్, వీరేంద్రపాటిల్, జలగం వెంగళ్‌రావు, కోట్ల విజయభాస్కరరెడ్డి వంటి అగ్రనేతలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పారు. రాష్ట్రంలో తెలుగుదేశం హవా ఉన్నప్పటికీ 1985లో, 1989లో మాణిక్‌రావు సోదరుడు ఎం.చంద్రశేఖర్ వరసగా గెలుపొందారు. 1993లో కేబినేట్ మంత్రి హోదాలో చనిపోయారు. ఆయన మరణాంతరం రెండు ఎన్నికల్లో మహారాజ్‌ల కుటుంబీకులే పోటీ చేసి ఓటమి చెందారు. 2004లో మాణిక్‌రావు చిన్న సోదరుడు ఎం.నారాయణరావు గెలుపొందారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో మాణిక్‌రావు తనయుడు ఎం.రమేష్ పోటీ చేసి ఓటమి చెందారు. రమేష్ ఒకసారి ఎంపీపీగా పదవి చేపట్టగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ప్లానింగ్ కమిషన్ సభ్యుడుగా కొనసాగుతున్నారు. దివంగత మంత్రి చంద్రశేఖర్ తనయుడు ఎం.రాకేష్ సర్పంచ్‌గా, జడ్పీటీసీగా పని చేశారు.

మాణిక్‌రావు మేనల్లుడైన వెంకటేష్ మహారాజ్ ప్రస్తుతం సర్పంచ్‌గా పోటీ చేస్తున్నారు. ఇది వరకు వైస్ ఎంపీపీగా సేవలు అందించారు. రాజకీయ కుటుంబ నేపథ్యమే వెంకటేష్ మహారాజ్‌కు బలమని చెబుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు. ఆయనకు ప్రత్యర్థికి పోటీ చేస్తున్న యువ నేత అనూప్ ప్రసాద్ కూడా బీసీ సామాజిక వర్గానికి చెందినవారే. ఆయన బాబాయ్ అజయ్ ప్రసాద్ బషీరాబాద్ మండలంలో చురుకైన నాయకుడుగా పేరు సాధించాడు. అజయ్‌ప్రసాద్ సతీమణి కరుణా అజయ్ ప్రసాద్ రెండుసార్లు ఎంపీపీగా పదవి నిర్వహించారు. పీఏసీఎస్ వైస్‌చైర్మన్‌గా కూడా సేవలు అందించారు. తెలుగుదేశం హయాం నుంచి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి వర్గీయుడుగా ముద్ర వేసుకున్నారు. 4 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన మహేందర్‌రెడ్డి ఒక దఫా టీఆర్ఎస్ తరపున మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన కనుసన్నలలోనే అజయ్‌ప్రసాద్ 2023 ఎన్నికల్లో కాంగ్రెస్‌లో చేరి మనోహర్‌రెడ్డి గెలుపు కోసం పని చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే నేతగా అజయ్ గుర్తింపు పొందారు. ఆయన సోదరుని కుమారున్ని సర్పంచ్‌గా బరిలో దించారు.

బషీరాబాద్ పంచాయతీలో 5 వేల ఓటర్లు ఉండగా ముస్లీం మైనార్టీ, గిరిజన ఓటర్లే కీలకంగా మారనున్నారు. 1500 వరకు ముస్లీం మైనార్టీ ఓటర్లు ఉండగా 900 వరకు ఎస్టీ ఓటర్లు, 450 ఎస్సీ ఓటర్లు ఉన్నారు. ఈ మూడు వర్గాల ఓటర్లను గాలం వేసేందుకు అభ్యర్థులు ఎత్తుగడలు వేశారు. వెంకటేష్ తరపున కుటుంబమంతా పనిచేస్తోంది. అనూప్ తరపున బాబాయ్, పిన్నీ ప్రచారం చేస్తున్నారు. అయితే, సొంత పార్టీ నేతల మధ్య పోటీ పడటంతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రచారానికి దూరంగా ఉండవచ్చని తెలుస్తున్నది. బీఆర్ఎస్ అభ్యర్థి వైలదొగడం చర్చనీయంగా మారింది. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి కూడా బషీరాబాద్ మండలవాసి కావడం గమనార్హం. ఆయన కూడా అక్కడ ప్రచారానికి దూరంగా ఉన్నారు. ఏదేమైనా ఈ రసవత్తరమైన పోరులో గెలుపు ఎవరిదనే విషయం ఆసక్తికరంగా మారింది.

# 19 గ్రామాల్లో రాజీకీయం

### పార్టీ వైషమ్యాలు పక్కనపెట్టి ఏకాభిప్రాయ సాధన దిశగా పల్లె పోరు
### జిల్లాలో ఏకగ్రీవ బాటలో సర్పంచ్ ఎన్నికలు - 165 వరకు వార్డు స్థానాలు..

**రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాల జోరు కొనసాగుతోంది. పార్టీల మధ్య ఉన్న వైషమ్యాలను పక్కనపెట్టి గ్రామాలలో రాజీ ఫార్ములాలో రాజకీయం నడుస్తోంది. రాజకీయాలు వద్దు.. అభివృద్దే ముద్దు అంటూ కొన్ని పంచాయతీలలో ఐక్యతారాగం ఆలపిస్తున్నారు. ఇప్పటికే మొదటి విడత 174 సర్పంచ్, 1,170వార్డు స్థానాలలో 6 సర్పంచ్ స్థానాలు, 190 వార్డులు ఏకగ్రీవం కాగా, రెండో విడతలో 178 సర్పంచ్ స్థానాలు, 1,540 వార్డు స్థానాలకు గాను 13 సర్పంచ్,

మిగతా 2లో





# లారీలు సకాలంలో రాక..

### ఆలస్యంగా రైస్‌మిల్లులకు తరలింపు
### ధాన్యం కొనుగోళ్ల అనంతరం ఇబ్బందులు

**శామీర్‌పేట, డిసెంబరు 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు వరిధాన్యం (వడ్ల) బస్తాలతో కళకళలాడుతున్నాయి. శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం పరిధిలో శామీర్‌పేట, అలియాబాద్, జగ్గంగూడ, కేశవరం, లక్ష్మాపూర్, ఉద్దెమర్రి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతుల నుంచి (సేకరిస్తూ) కొనుగోలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించటంతో రైతులు స్వచ్ఛంధంగ వచ్చి కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యంను అమ్ముకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ధరలు వరిధాన్యం ఏ గ్రేడ్ రకం వడ్లకు క్వింటాళుకు 2,389రూపాయలు, కామన్ రకం వడ్లకు క్వింటాళుకు 2,369రూపాయలు, సన్న రకం వడ్లకు క్వింటాళుకు 2,389 రూపాయలు, దీనికి సన్నరకంకు అదనంగా 500రూపాయలు ప్రభుత్వం బోనస్ చెల్లిస్తుంది. ప్రభుత్వం ప్రకటించిన ఆ మద్దతు ధరను అమలు చేస్తూ రైతులు వరిధాన్యం అమ్ముకున్న 48 గంటల్లో ఆ రైతు ఖాతాలో రూపాయలు జమ జరిగే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అయితే వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలు సకాలంలో రాకపోవటం, ఆలస్యంగా వచ్చి రైస్‌మిల్లులకు ఆలస్యంగా వరిధాన్యంను తరలించటంతో ఆలస్యంగానే రైతుల ఖాతాల్లోనూ వరిధాన్యంకు సంబంధించి రూపాయలు కూడ ఆలస్యంగానే జమ అవుతున్నట్లు పరిస్థితిని బట్టి స్పష్టం అవుతుంది. గత పదిహేను రోజుల కిందటనే శామీర్‌పేట సొసైటీ పరిధిలో నిర్వాహణలో ఆరు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించటంతో రైతులు వరిధాన్యంను (వడ్లను) తెచ్చి ఆయా కేంద్రాలకు తెచ్చి అమ్ముకుంటున్నారు. అయితే శామీర్‌పేట సొసైటీ పరిధిలో ఏర్పాటు చేసిన ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు ఆ ఆరు వరిదాన్యం కొనుగోలు శామీర్‌పేట, అలియాబాద్, జగ్గంగూడ, కేశవరం, లక్ష్మాపూర్, ఉద్దెమర్రి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో 512మంది రైతులు దొడ్డు రకం వడ్లు (కామన్), సన్నరకం వడ్లు తమ వరిధాన్యంను కేంద్రాల్లో అమ్ముకోవటం జరిగింది. వీటిలో దొడ్డు రకం వడ్లను 418మంది రైతులు, సన్న రకం వడ్లను 94మంది రైతులు అమ్ముకోవటం జరిగింది. అయితే మొత్తం ఆరు కేంద్రాల్లో ఇప్పటి

మిగతా 2లో



## మార్గశిర సంకష్టహర చతుర్థి వేడుకలు

**షాద్‌నగర్, డిసెంబరు 07, ప్రభాతవార్త :** మార్గశిర సంకష్ట హర చతుర్థి పూజలు వినాయక గంజ్ గణపతి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. తదనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన,అభిషేకం నిర్వహించారు. ఈరోజు అన్నదానం శ్యాంసుందర్ జవహర్. ఈ కార్యక్రమంలో సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ, టిఆర్ఎస్ నాయకులు ఏ అభిలాష్, పినమోని గోపాల్, గంటాజి సంగమేష్, అమరలింగేశ్వర ప్రవీణ్, అంతటి కోటిలింగం గౌడ్, శ్రీనివాస్ గౌడ్ , కరుణాకర్ రెడ్డి,బిక్కు మల్ల శ్రీనివాస్, సుదీప్ జాదవ్ దంపతులు, ఆగిర్ కృష్ణయ్య దంపతులు, శ్రీధర్, భరత్, మహావీర్ ,ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, వెంకటేష్ గుప్తా, గోవింద్, ఖండేల్వాల్ జగదీష్,మహావీర్, కార్తీక్, ఆలయపూజారి ఉన్నారు.

## గీతాజయంతి సప్తాహం ఘనంగా ముగింపు వేడుకలు

**కేశంపేట, డిసెంబరు 07, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని నిర్దావెల్లి గ్రామంలో పల్నాటి కృష్ణయ్య స్వగృహంలో కిషన్ ప్రభు గీత ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గీతా జయంతి సప్తాహం ఏడోరోజుతో భక్తి శ్రద్ధల మధ్య ముగిసింది. గీతా జయంతి సందర్భంగా ఏడు రోజులపాటు గీతాపారాయణం, ధర్మప్రచారం, ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి గంగాపురం ఆశ్రమం పరమాత్మ నందాగిరి స్వాములు, ఆత్మానంద స్వా ములు, ఆశ్రమ పూజారి శ్రీశ్రీశ్రీ గురుబోధ రంగదాసు ఆశీర్వచనాలు అందించారు. రాష్ట్ర అవార్డు గ్రహీత ఉమ్మెంతల మహేశ్వర సార్, సమస్త వ్యవస్థాపకులు హాజరై సప్తాహాన్ని విజయవంతం చేశారు.ఈ వేడుకల్లో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, సమితి అధ్యక్షుడు అయ్యప్ప రెడ్డి, కార్యదర్శి లట్టుపల్లి హరికృష్ణ రెడ్డి పాల్గొని ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో భాగంగా కిషన్ ప్రభు గీత ధర్మ ప్రచార సమితి మహిళా అధ్యక్షురాలిగా జూలపల్లి అనసూయమ్మ ముదిరాజు కేశంపేట గారిని ఏకగ్రీవంగా ఎన్నుకుని సన్మాన పత్రం అందజేశారు.భక్తి భావనలతో సాగిన గీతా జయంతి సప్తాహం ఆదివారం తో విజయవంతంగా పూర్తయిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మండల పరిధిలోని భక్తులు తదితరులు పాల్గొన్నారు.



గీత జయంతి సప్తాహం పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

## మహిళా న్యాయవాదులకు "సబియా సుల్తానా"స్ఫూర్తిదాయకం

...సబియా సుల్తానా విశేషమైన సేవలకు ప్రశంసనీయం

...హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందా చేతుల మీదుగా సత్కారం

**షాద్‌నగర్, డిసెంబరు 07, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సీనియర్ న్యాయవాది, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానాను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందా సత్కరించారు. భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల ముగింపు వేడుకల్లో భాగంగా, సీనియర్ న్యాయవాది సబియా సుల్తానాను హైదరాబాద్‌లో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అబిడ్స్‌లోని బొగ్గులకుంట తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో నిర్వహించారు.న్యాయమూర్తి సూరిపల్లి నందా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సబియా సుల్తానాను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక పుష్పగుచ్ఛం, ప్రశంసా పత్రం అందజేశారు. న్యాయ రంగంలో ఆమె దశాబ్దాల సేవను మరియు అనేక మంది మహిళా న్యాయవాదులకు స్ఫూర్తి దాయకంగా ఆమె పాత్రను గుర్తిస్తూ, ఆమె అంకితభావం మరియు వృత్తిపరమైన నైపుణ్యాన్ని గుర్తించడానికి ఈ సత్కారాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజు నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ, "చట్టపరమైన అవగాహనను వ్యాప్తి చేయడంలో మరియు చట్టపరమైన సహాయం అవసరమైన వ్యక్తులకు మద్దతు ఇవ్వడంలో సబియా సుల్తానా విశేషమైన పాత్ర పోషించారనీ ఆమె సేవలను కొనియాడారు. ఆమె సేవలు నిజంగా ప్రశంసనీయం అని " ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో న్యాయవాదులు, న్యాయ పండితులు మరియు రాజ్యాంగ విలువలను ఆరాధించేవారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సభ్య సుల్తాను అత్యుత్తమ గౌరవం లభించడంతో పట్టణ ప్రజలు స్నేహితులు మిత్రబృందం శుభాభినందనలు తెలుపుతున్నారు. సబ్యాసుల్తాన్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు నేరంగంలో అందిస్తున్న సేవలకు గాను లభించిన గుర్తింపు ఈ ప్రాంతానికి కూడా గౌరవ మర్యాదలు తీసుకువచ్చిందని పేర్కొంటున్నారు. తన సేవలను గుర్తించిన సంస్థకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



సబియా సుల్తానాను సన్మానిస్తున్న దృశ్యం

## గ్రామాలను పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చేశాం

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, డిసెంబరు 07, ప్రభాతవార్త :** కేసీఆర్ పాలనలోని గ్రామపంచాయతీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం ఫరూఖ్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాధిక అశోక్ రెడ్డికి ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం మాట్లాడారు. గ్రామ అభివృద్ధిలో యువకుల పాత్ర ప్రధానమని, గ్రామ అభివృద్ధి కోసం నిత్యం పరితపించే నాయకుడిని, ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తులను, ఏ సమస్య వచ్చినా స్పందించే గుణం కలిగిన మనుషులను గ్రామ సర్పంచుగా ఎన్నుకోవాలని కోరారు. కేసీఆర్ పాలనలో గ్రామాల ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించారని, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనాలు, గ్రామ పంచాయతీల భవన నిర్మాణాలు, ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు, అంతర్గత మురుగు కాలువలు, సీసీ రోడ్లు, హరితవనాలు, వీధి దీపాలు, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించే విధంగా విద్యుత్ సరఫరా నిర్వహణ మెరుగు వంటి ఎన్నో వసతులను అందుబాటులోకి తెచ్చి గ్రామాలను పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేశామని వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో గ్రహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచులను ఎన్నుకోవాలని సూచించారు. రాధిక అశోక్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటారని, మొదటినుంచి గ్రామ అభివృద్ధి కోసం భగవంతుడా కృషి చేస్తున్నాడని, మంచి కోరే మనుషులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకుంటే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని విషయాన్ని గ్రామ ప్రజలు గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాధిక అశోక్ రెడ్డికి మద్దతు తెలిపారు.



రాధికకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

## గతమంతా ప్రగతి.. వర్తమానం అధోగతి

.. బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి
..పల్లె ప్రగతిలో కాంగ్రెస్ విఫలం
..మా అభ్యర్థులను గెలిపించండి
..ప్రగతి నా బాధ్యత
..రాయికల్, కందివనం, పీర్లగూడ గ్రామాల్లో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి ప్రచారం
..పీర్లగూడలో అంజయ్యయాదవ్‌తో కలిసి ప్రచారం

**షాద్‌నగర్, డిసెంబరు 07, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పల్లెలకు కొత్త వెలుగులు తెచ్చాయి.. మరెన్నో సంక్షేమ కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి వెలుగులు వచ్చాయి.. ప్రగతి వైపు సాగుతున్న పల్లెలు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అధోగతి వైపు పయనిస్తున్నాయని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. ఫరూక్ నగర్ మండలం రాయికల్, కందివనం, పీర్లగూడ గ్రామాలలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.పీర్లగూడలో అంజయ్య యాదవ్ తో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, అధికారంలోకి వచ్చాక రైతు భరోసా, రైతు బీమా, వృద్ధులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ లాంటి ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించే దిశగా కొత్త అడుగులు వేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతు భరోసా అటకెక్కిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అని చెప్పి ఒక గ్యారెంటీ కూడా సక్రమంగా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. పీర్లగూడ గ్రామంలో తమ మద్దతుతో పోటీ చేస్తున్న పీర్లగూడకు చెందిన కుర్షీద్ బేగం, కందివనం అభ్యర్థి జెమినీ భాయ్, రాయికల్ అభ్యర్థి మామిడిపల్లి సురేఖను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఎమ్మెల్సీగా గ్రామ అభివృద్ధికి భవిష్యత్తులో తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.



దేవునిఎర్రవల్లికి చెందిన సామ విఠల్‌రెడ్డికి బిజెపి కండువా కప్పి పార్టీలో చేర్చుకున్న చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

## రానున్న ఎన్నికల్లో చేవెళ్ల మున్సిపల్‌లో బిజెపి జెండా ఎగరడం ఖాయం

-చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సూచన

**చేవెళ్ల, డిసెంబరు 07, ప్రభాతవార్త :** రానున్న చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురడం ఖాయమని,ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సూచించారు. ఆదివారం దేవునిఎర్రవల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సామ విఠల్‌రెడ్డి,కరికే సత్య నారాయణ,చాకిలి శంకరయ్య, హరిజన్ యాదయ్య, సామ దయాకర్‌రెడ్డి,సామ మైపాల్‌రెడ్డి,ఎర్రవల్లి భూపాల్‌రెడ్డి, సామ మల్లారెడ్డి,చీర మహేందర్‌రెడ్డి,సామ కరుణాకర్‌రెడ్డి,జూలూరు నరేందర్‌గౌడ్,మాణిక్యం,కరికే విజయ్‌లు చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి అధ్వర్యంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం సమక్ష్యంలో బిజెపిలో చేరారు.ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి బలపరిచన అభ్యర్థులను ఎకగ్రీవంగా ఎన్నుకుంటే రూ.10లక్షలను ఎంపి నిధుల నుండి అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి,బిఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యులు మాణిక్యరెడ్డి,శర్వలింగం, జై శంకర్, చీర శ్రీనివాస్,తిరుపతిరెడ్డి,పత్తి సత్యనారాయణ,రాజు, శ్రీకాంత్ రెడ్డి,పాగా వెంకటేష్,అభిషేకర్‌రెడ్డి,మానయ్య, చంద్రకాంత్,కరికెరవి తదతరులు పాల్గొన్నారు.

## సింగప్పగూడ గ్రామాభివృద్ధికి నిరంతర కృషి

-సింగప్పగూడ సర్పంచ్ అభ్యర్థి ఎండి ఆలి

**చేవెళ్ల, డిసెంబరు 07, ప్రభాతవార్త :** సింగప్పగూడ గ్రామాభివృద్ధికి నిరంతరం పాటుపడుతానని సింగప్పగూడ సర్పంచ్ అభ్యర్థి ఎండి ఆలీ అన్నారు.ఆదివారం గ్రామంలోని వార్డులల్లో ఎన్నికల ప్రచారం చేశారు. సింగప్పగూడ సర్పంచ్ అభ్యర్థి ఎండి ఆలీ ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సింగప్పగూడ సర్పంచ్ అభ్యర్థి ఎండి ఆలీ మాట్లాడుతూ మహిళలు, రైతులు యువకులు అశీర్వదించాలన్నారు. గ్రామంలో మౌళిక వసతులను, త్రాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వీధీ దీపాలను ఏర్పాటు చేస్తామన్నారు. నాణ్యతతో కూడిన సీసీ రోడ్లు నిర్మాణం చేపిస్తామన్నారు. రైతుల పోలాలలకు వెల్లే దారులను రోడ్లుగా మార్చుతామన్నారు.వర్షాకాలంలో పోలాల దారులు బురదమయంగా మారుతున్నాయని, అ దారులను నిధులు మంజూరు చేయించి రోడ్లను వెపిస్తామన్నారు.గ్రామం చుట్టు మెటల్ రోడ్లగా మార్చుతామన్నారు.ప్రభుత్త పాఠశాల అభివృద్ధికి పెద్దపిట వెస్తామన్నారు.అంగన్‌వాడీ అభివృద్ధికి సహయం చేస్తామన్నారు.విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలోని పోలాల వద్ద లూస్ కండక్టర్ లైన్‌లను మరమ్మత్తులను చేపిస్తామని, గ్రామంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు.అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తామన్నారు.ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వర్తింపచేస్తామన్నారు.



సింగప్పగూడ సర్పంచ్ అభ్యర్థి ఎండి ఆలీ



లింగాపూర్‌లో జూట్ తయారీ శిక్షణ కేంద్రంలో మాట్లాడుతున్న పావని జంగయ్యయాదవ్

## సిఐటిడి జ్యూట్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**ఘట్‌కేసర్, డిసెంబరు 07, ప్రభాతవార్త :** ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జూట్ సంచులను వాడాలని ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. జిహెచ్ఎంసీ ఘట్‌కేసర్ సర్కిల్ లింగాపూర్ కమ్యూనిటీహాలులో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జూట్ బ్యాగ్‌ల తయారీ శిక్షణను ఆమె పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్‌ను వాడకుండా జ్యూట్ సంచులను వినియోగించాలని జ్యూట్ బ్యాగుల తయారీ ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చిని ఆమె పేర్కొన్నారు.

జ్యూట్ సంచుల తయారీపై అవగాహన పెంచుకొని సీఐటీడి ద్వారా అందిస్తున్న శిక్షణతో ఎస్‌సీ, ఎస్‌టీ మహిళలు సొంతంగా జ్యూట్ సంచులను తయారీ చేసి ఉపాధి కల్పించుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో సీఐటీడి అధికారి రాజేశ్వరీ, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, మాజీ సర్పంచులు నానావత్ రూప్‌సింగ్‌నాయక్, వేముల మమతగౌడ్, బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, కొమురవెల్లి డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యురాలు బర్ల అనిత, వడిత్య చాందీనాయక్, గుర్జకుంట నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## 18న విశ్వశాంతియాగం, ఆలయ వార్షికోత్సవ ఆహ్వానం

**ఘట్‌కేసర్, డిసెంబరు 07, ప్రభాతవార్త :** జిహెచ్ఎంసీ పరిధి ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి దేవాలయంలో ఈనెల 18న జరిగే 13వ విశ్వశాంతియజ్ఞం, ఆలయ వార్షికోత్సవ వేడుకలకు మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డిని ఆహ్వానించారు. ఈమేరకు ఆలయ యజ్ఞ నిర్వహణకర్త కంట్లం గౌరీశంకర్ ఆధ్వర్యంలో ఎదులాబాద్ నాయకులు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఆలయ ఆవరణలో గురువారం మాసశివరాత్రి సందర్భంగా విశ్వశాంతి యజ్ఞం, వార్షికోత్సవం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. లోకకళ్యాణార్థం ఇక్కడ ప్రతినెలలా విశ్వశాంతియాగము నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే మల్లారెడ్డి కల్పన దంపతులు యజ్ఞంలో పాల్గొనాలని ఆయన ఆహ్వానించారు.

ఆలయ ప్రాంగణంలో 21 అడుగుల ఎతైన శ్రీవీరహనుమాన్ నల్లరాయి విగ్రహం ఈనెల 30న మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టాపన చేయనున్నామని, విగ్రహం ఏర్పాటుకు మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, సాల్వేరు ముత్తయ్యలు తమ వంతుగా లక్ష రుపాయల చొప్పున విరాళం ఇచ్చారని తెలిపారు.

విశ్వశాంతియాగం రోజు కొండల విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరుగుతుందని, ఆలయ ప్రాంగణంలోని కళ్యాణవేదికలో నిరుపేదలు ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, మాజీ ఎంపిటిసి మంకం రవి, ఆర్‌బిఎస్ జిల్లా మాజీ సభ్యులు చిలుగూరి మంకయ్య, బీఆర్ఎస్ అధ్యక్షులు అల్లం శంకర్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న గౌరీశంకర్ తదితరులు

## సంక్షేమ పథకాలే అభ్యర్థుల ప్రచార అస్త్రాలు

..ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్, డిసెంబరు 07, ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచార అస్త్రాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి అన్నారు.ఆదివారం పెద్దేముల్ మండలంలోని మారేపల్లి, పెద్దేముల్, గోపాల్‌పూర్, నాగులపల్లి, తట్టేపల్లి, ఓంలానాయక్‌తాండా, అడ్కిచెర్ల, జైరాంతాండా తదితరగ్రామాలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు మంగలి సునిత, బుజ్జమ్మ, బోయిని మంజుల, నాగిరెడ్డి,నారాయన్ గౌడ్, సుమిత్ర రాథోడ్, మ్యాతరి యశోద,యం నగీనా తదితరులకు మద్దతుగా ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఎదో ఒక సంక్షేమ పథకం అందించామని గుర్తుచేశారు. ఎన్నికల ఇచ్చిన హామీలలో భాగంగా గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రూ. 500 గ్యాస్ సిలెండర్, రుణమాఫీ, రేషన్ కార్డులు తదితర పథకాలను అమలు చేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌కే దక్కిందని అన్నారు. అభివృద్ధి, ప్రజాసంక్షేమమేఏజెండాగా కాంగ్రెస్ పాలన దూసుకుపోతోందని అన్నారు. సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని స్పష్టంచేశారు. నాగులపల్లిలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ మల్‌రెడ్డి, ఎస్.రాంరెడ్డి, హెచ్.శ్రీనివాస్, హెచ్. రాంచెంద్రి, తట్టెపలిలో చంద్రశేఖర్, గంజి బిచ్చన్న, అన్వర్, శివరాజ్, దేవ్యానాయక్ తదితరులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దారాసింగ్, మండల పార్టీ అధ్యక్షులు కొండపురం గోపాల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్, యండి, రియాజ్, నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, రుద్రారం మహిపాల్‌రెడ్డి, ఉప్పరి మల్లేశం, గోపాల్‌పూర్ బిచ్చన్న,జైపాల్‌రెడ్డి, కమల్‌రెడ్డి, నాగులపల్లి మాజీ సర్పంచ్ బస్వరాజ్, శేఖర్, నందకుమార్, ప్రభాకర్ గౌడ్, నయ్యుం అప్పు, తట్టెపల్లి నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తూరులో ఎమ్మెల్యే శంకర్ పర్యటన

-అభివృద్ధి వేగం కోసం
మా అభ్యర్థులను గెలిపించండి ఎమ్మెల్యే

**కొత్తూరు, డిసెంబరు 07, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ఆదివారం కొత్తూరు మండలంలోని తీగాపూర్, మల్లాపూర్, గూడూరు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి గత రెండు సంవత్సరాల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం అని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి మరింత వేగంతో జరగనుందని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. గూడూరు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దయానంద్ గుప్తా మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని గుర్తుచేశారు. గ్రామంలో ఎవరికైనా ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామానికి తన స్వంత నిధులతో అంబులెన్స్ ఏర్పాటు చేసి, అన్ని ఖర్చులను కూడా భరించనున్నట్లు హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం తమకు ఓటు వేసి విజయం సాధింపజేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ గౌడ్, బాబర్ ఖాన్, రాందాస్ నాయక్, పద్మరావు, జే జగన్, చల్కమారి నరసింహ, సాయి తేజేశ్వర్, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## దివ్యాంగులకు సామాజిక చైతన్యం పెంపొందించేందుకు కృషి

-ఎదులాబాద్‌లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**ఘట్‌కేసర్, డిసెంబరు 07, ప్రభాతవార్త :** దివ్యాంగులలో దాగిఉన్న నైపుణ్యాలను గుర్తించి వాటిని మెరుగు పరచి సొంత వ్యాపారం, ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు శిక్షణ ఇవ్వాలని మేడ్చల్ డిఆర్‌డిఓ సాంబశివరావు అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లోని మనోవికాస కేంద్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఓ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వికలాంగ కుటుంబాలకు ఆర్థికాభివృద్ధి కోసం, ఆదాయాభివృద్ధి, సామాజిక పెట్టుబడి, బ్యాంక్ లింకేజ్, స్త్రీనిధి ద్వారా అప్పులు అందజేయడం వంటి విషయాలపై వారి తల్లిదండ్రులకు వివరించారు. దివ్యాంగ సంఘం ద్వారా విద్య, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి శిక్షణ ఇస్తామని, జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ పరిధిలో అన్ని ఆర్థిక ప్రయోజనాలు అందేలా చూడటం జరుగుతుందని, పెన్షన్ పొందుతున్న దివ్యాంగులందరికి సంఘాలో చేర్పించి అందరికి యుడిఐడి కార్డులను అందేలా చూస్తామన్నారు. ఈసందర్భంగా దివ్యాంగులకు క్రీడా, పాటల పోటీలు, ముగ్గులపోటీలు, మ్యూజికల్ చైర్స్, రన్నింగ్ పోటీలను నిర్వహించి పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అజయలక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు లలిత, కార్యదర్శి నిర్మల, కవిత, డిపిఎంలు ఆనంద్, వినిత, శ్రీనివాస్, ఎంపీఎం మునిస్వామి, మనోవికాస కేంద్రం సీసీ శివశంకర్, హరినాథ్, అంజయ్య, వికలాంగుల సంస్థ అధ్యక్షులు రవికుమార్, స్పీచ్‌థెరపీ సురక్షిత, స్పెషల్ ఎడ్యుకేషన్ కవిత, భార్గవి, రజనీ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొన్న డిఆర్‌డిఓ సాంబశివరావు



సిఎం ఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న సహకార సంఘం మాజీ డైరక్టర్ ప్రభాకర్‌రెడ్డి

## సిఎం సహాయనిధి పేదలకు వరం: బిపిఆర్

**ఘట్‌కేసర్, డిసెంబరు 07, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరం లాంటిదని ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎన్ఎఫ్‌సీనగర్‌కు చెందిన బలిష్ట రవి అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకోగా బిల్లు అధికం కావడంతో సీఎం సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేసుకున్నాడు. మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ సహకారంతో సీఎం సహాయనిధి నుంచి రూ.60 వేలు మంజూరు కాగా శనివారం ఎన్ఎఫ్‌సీనగర్ మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా రవికి చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దయ్యాల గట్టయ్యలు పాల్గొన్నారు.